క్లుప్తంగా

గోపాల్‌పేట ఇన్‌చార్జి కార్యదర్శిగా కార్తీక్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గోపాల్‌పేట ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శిగా నాగిరెడ్డిపేట పంచాయతీ కార్యదర్శి కార్తీక్‌కు బాధ్యతలు అప్పగించారు. గోపాల్‌పేట పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య ఇటీవల మండలంలోని అక్కంపల్లికి బదిలీ అయ్యారు. దీంతో నాగిరెడ్డిపేట పంచాయతీ కార్యదర్శి కార్తీక్‌కు గోపాల్‌పేట పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. కాగా మండలంలోని తాండూర్ పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజ్ సైతం ఇటీవల పెద్దకొడప్‌గల్ మండలానికి బదిలీ అయ్యారు. దీంతో అక్కంపల్లి పంచాయతీ కార్యదర్శి కిష్టయ్యకు తాండూర్ పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



భిక్కనూరు: మండల కేంద్రంలో 25 మంది వృద్ధులకు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురాం రాజమౌళి బుధవారం దుప్పట్లను పంపిణీ చేశారు. చలి తీవ్రంగా ఉన్నందున నిరుపేదలకు బాసటగా ఉండేందుకు పంపిణీ చేసినట్లు రాజమౌళి తెలిపారు.

టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి అర్బన్: తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) క్యాలెండర్‌ను బుధవారం డీఈవో ఎస్.రాజు ఆవిష్కరించారు. టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ బషీర్, ప్రధాన కార్యదర్శి జె.రాజేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి అజ్మత్, ప్రతినిధులు సంతోష్, షకీల్, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కామారెడ్డి అర్బన్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని చిన్న కసాబ్ గల్లీకి చెందిన దివ్యాంగుడు గాండ్ల రాజేంద్రప్రసాద్‌కు కలెక్టర్ సూచన మేరకు రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు సంజీవరెడ్డి ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా చైర్మన్ ఎం.రాజన్న, వైస్ చైర్మన్ ఎ.నాగరాజ్‌గౌడ్, జిల్లా కార్యదర్శి బి.రఘుకుమార్, సభ్యుడు పీవీ నర్సింహం తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు



ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో మంగళవారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించి జ్యోతిని వెలిగించారు. ఆలయ పూజారి శ్రీనివాస్, భక్తులు కృష్ణారెడ్డి, ప్రశాంత్‌గౌడ్, అర్జున్ తదితరులున్నారు.

జీజీహెచ్‌లో పండ్ల పంపిణీ

కామారెడ్డి టౌన్: బాహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఉత్తర్‌ప్రదేశ్ మాజీ సీఎం మాయావతి జన్మదిన వేడుకలను జరిపారు. కేక్‌ను కట్ చేశారు. అనంతరం కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఇన్‌పేషంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు భాస్కర్, రోహిదాస్, జీవన్, బాబు, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన జిల్లా కాంగ్రెస్ నేత



కామారెడ్డి అర్బన్: కామారెడ్డికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ సంయుక్త కార్యదర్శి పోలేవార్ రాజ్‌కుమార్ బుధవారం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహేష్‌కుమార్‌గౌడ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేసినప్పుడు తాను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన విషయాన్ని గుర్తు చేసినట్లు పేర్కొన్నారు.



రాజంపేటలో ముగ్గులు వేస్తున్న మహిళలు



మద్నూర్‌లో ..



నస్రుల్లాబాద్‌లో..



తాడ్వాయిలో ..



పెద్దకొడప్‌గల్‌లో ..



గున్కుల్‌లో ..



నిజాంసాగర్: నోములు నోచుకుంటున్న అత్త, కోడలు



ఎల్లారెడ్డిలో ..



గోపాల్‌పేటలో దోమకొండలో.. బాన్సువాడలో .. దేవునిపల్లిలో..

అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నారులు, యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేశారు. యువతులు, మహిళలు పండుగ రోజు ఉదయం రంగురంగుల ముగ్గులు వేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు వరుసగా రావడంతో ప్రజలు పట్టణాలు వదిలి పల్లెలకు పోటెత్తారు. పండుగ సందర్భంగా చాలా గ్రామాల్లో క్రికెట్, వాలీబాల్ తదితర టోర్నీలు నిర్వహించి గెలిచిన వారికి ప్రముఖులు, రాజకీయ నాయకుల చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. ఆటల పోటీలతో మైదానాలు సందడిగా మారాయి. బుధవారం కనుమ సందర్భంగా మటన్, చికెన్ దుకాణాలు క్రిక్కిరిసిపోయాయి.



లింగంపేట: నాగన్నగారి బావి వద్ద ముగ్గులు వేస్తున్న మహిళలు



మద్నూర్‌లో గాలిపటాలతో చిన్నారులు



కామారెడ్డిలో..



బేగంపూర్ గ్రామ హనుమాన్ ఆలయం వద్ద కోలాటం..



నస్రుల్లాబాద్‌లో గాలిపటాలు ఎగురవేస్తూ..



బోర్లంలో గాలిపటాలతో గ్రామస్తులు



ఎల్లారెడ్డిలో..



కామారెడ్డి పట్టణంలో ..



భిక్కనూరు: కబడ్డీలో విజేత జట్టుకు షీల్డ్, నగదును అందజేస్తున్న ఆర్‌టీఏ జిల్లా ప్రతినిధి



రామారెడ్డి: ఆర్‌పీఎల్ సీజన్-5 విజేత తులసి వారియర్స్



బహుమతులు అందజేస్తున్న ముస్తాపూర్ గ్రామ పెద్దలు



రాంపూర్ తండాలో విజేతలకు బహుమతులు



బేగంపూర్‌లో సంక్రాంతి ముగ్గులో అమ్మవారు

'సొంతూరిలో పండుగ ..గొప్ప అనుభూతి'

బాన్సువాడ: దేశ విదేశాల్లో ఎక్కడెక్కడో స్థిరపడ్డా పండుగ సమయంలో సొంతూరుకు వచ్చి పర్వదినాన్ని అందరి మధ్య జరుపుకోవడం గొప్ప అనుభూతిని ఇస్తుందని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు అన్నారు. బీర్కూర్ మండలంలోని రైతునగర్‌లో జన్మభూమి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సంక్రాంతి సంబురాలు బుధవారం ముగిశాయి. గ్రామంలో వాలీబాల్, ముగ్గుల పోటీలు, చెంచాగోళీ, మ్యూజికల్ చైర్, రన్నింగ్, షటిల్, క్రికెట్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో



విజేతలకు బహుమతులిస్తున్న మండవ

బహుమతులు ప్రదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు పాలేటి సత్యనారాయణ, ద్రోణవల్లి సతీష్, శ్రీనివాస్, గంగాప్రభుదాస్, వెంకటేశ్వర్‌రావు, రాంబాబు, గంగాధర్ తదితరులున్నారు.

చేతికి అందే ఎత్తులో తీగలు



పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలోని విఠల్‌వాడి తండా మెయిన్ రోడ్డులో చేతులకు తగిలేలా విద్యుత్ తీగలు ఉన్నాయి. ఈ విషయం గురించి పలుమార్లు విద్యుత్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శికి స్థానికులు విన్నవించుకున్నా పట్టించుకోలేదు. ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా, ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేసి సమస్యను పరిష్కరించాలని తండావాసులు కోరుతున్నారు.

అవినీతి ఆరోపణలపై నోటీసులు..!

బాన్సువాడ రూరల్: మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో అవినీతి అక్రమాలు జరిగాయని ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన అంకం దత్తు అనే వ్యక్తి హైదరాబాద్‌లోని ఉప లోకాయుక్తాలో డిసెంబర్ 18న ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఉప లోకాయుక్త, ఫిర్యాదుపై మాట్లాడటానికి ఫిబ్రవరి 6న వ్యక్తిగతంగా హాజరు కావాలని అంకం దత్తుకు నోటీసు జారీ చేసింది. కాగా అవినీతి ఆరోపణలపై విచారణకు స్థానిక అధికారులు కూడా ఉప లోకాయుక్త ముందు హాజరు కావాలంటూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈవిషయమై బాన్సువాడ ఎంపీడీవో బషీరుద్దీన్‌ను ఫోన్‌లో సంప్రదించగా తమకు ఇంకా ఎలాంటి నోటీసులు అందలేదని స్పష్టం చేశారు.

మాల సంఘాన్ని బలోపేతం చేయండి



బాన్సువాడ: మాల సంఘాన్ని బలోపేతం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు బుధవారం మాల సంఘం వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసిన ఆయన మాల సంఘం కమిటీలపై చర్చించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. తెలంగాణలో మాల సంఘం బలోపేతానికి సహకరించాలని, ఫిబ్రవరిలోగా జిల్లాల వారీగా కమిటీలను పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నామని అన్నారు. దయానంద్, పర్వయ్య, చెరుకు సుధాకర్, మందాల భాస్కర్ తదితరులున్నారు.

ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఎస్సై రంజిత్ అన్నారు. బుధవారం మోడెగాంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాలు, ఆవశ్యకత గురించి వివరించారు. స్పందించిన గ్రామస్తులు తప్పకుండా కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని చెప్పి.. వెంటనే సీసీ కెమెరాల టెక్నీషియన్‌కు రూ.50వేలు అడ్వాన్స్‌గా అందజేశారు.

నేడు రక్తదాన శిబిరం

- రక్తదాతలకు హెల్మెట్ల వితరణ

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది మోహిన్ అహ్మద్ ఖాద్రి ఫాంహౌజ్‌లో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు మండల రెడ్‌క్రాస్ అధ్యక్షుడు బొల్లు శ్రీకాంత్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో న్యాయవాది ఖాద్రి 200 హెల్మెట్లు వితరణ చేయనున్నట్లు వెల్లడించారు. రక్తదానం చేసే ప్రతి ఒక్కరికి హెల్మెట్ ఉచితంగా అందజేస్తామన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం నిర్వహిస్తామన్నారు.

ఆర్మీకి ఎంపిక కావడమే లక్ష్యం

రామారెడ్డి: రెడ్డిపేటలో బుధవారం జాతీయ సైనిక దినోత్సవం పురస్కరించుకుని గ్రామ యువతకు 1600 మీటర్ల పరుగు పందెంను గ్రామానికి చెందిన కానిస్టేబుల్ లక్కాకుల భరత్ నిర్వహించారు. పెద్ద గ్రామమైన రెడ్డిపేట నుంచి ఆర్మీలో ఒక్క సైనికుడు కూడా లేకపోవడం తనను బాధించిందని కానిస్టేబుల్ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆర్మీలో గ్రామ యువత ఎంపికయ్యే విధంగా ప్రోత్సహిస్తానన్నారు. పరుగు పందెంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన యువకులకు జనవరి 26న బహుమతులు అందజేస్తామన్నారు. స్థానిక



పరుగు పోటీల్లో పాల్గొన్న యువకులు

రెడ్డిపేట పాఠశాల పీడీ సాయి మౌర్య, వీడీసీ అధ్యక్షుడు లక్కాకుల నరసింహులు, 25 మంది యువకులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



బాన్సువాడలో అధికారులతో సమావేశమైన మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరి



నాగిరెడ్డిపేటలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రావు



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న ఆర్డీవో మన్నె ప్రభాకర్



తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ

సాక్షి నెట్‌వర్క్: రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించే సర్వే పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వ అధికారులు సూచించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులతో అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమవుతున్నందున గ్రామాలు, పట్టణాల్లో ప్రతి ఇంటికి వెళ్లి రేషన్ కార్డు లేని వారి వివరాలు సేకరించాలని సూచించారు. పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పుల వివరాలు కూడా నమోదు చేయాలని అన్నారు. గ్రామాల్లో నేటి నుంచి ఈ నెల 20 వరకు పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే చేయాలన్నారు. వెరిఫికేషన్ అనంతరం ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. సర్వేకు సంబంధించిన మార్గదర్శకాల గురించి వివరించారు.



బీబీపేటలో మాట్లాడుతున్న ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్



గాంధారిలో పంచాయితీ కార్యదర్శులతో సమీక్షిస్తున్న అధికారులు

కనుమ ఎఫెక్ట్.. మటన్‌కు డిమాండ్



ఎల్లారెడ్డిలో మటన్ మార్కెట్‌లో కిక్కిరిసిన జనాలు



భిక్కనూరు సిద్ధరామేశ్వరనగర్‌లో మట్టి పొయ్యిపై పాలు పొంగిస్తున్న చిన్నారులు

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డిలో కనుమ పండుగ సందర్భంగా మటన్‌కు బాగా డిమాండ్ ఏర్పడింది. మటన్ కొనుగోలు చేసేందుకు జనాలు బారులు తీరడంతో సందట్లో సడేమియాలా వ్యాపారులు ధర పెంచేశారు. మటన్ సాధారణ రోజులలో కిలో రూ.600 ఉండగా బుధవారం కిలో రూ.800 పలికింది. ధర పెరిగినా చాలా మందికి మటన్ దొరకలేదు. మటన్ దొరకని వారు చికెన్ కొనుగోలు చేసి పండుగను జరుపుకున్నారు.

ఘనంగా కనుమ పండుగ

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బుధవారం కనుమ పండుగను ఘనంగా నిర్వహించారు. బాలికలు మట్టితో పొయ్యిలను తయారుచేసి వాటిపైన పాలు పొంగించారు. మహిళలు ముత్తయిదువులను తమ ఇళ్లకు ఆహ్వానించి పేరంటాలు చేశారు.

అయ్యప్ప ఆలయంలో జ్యోతి దర్శనం



బాన్సువాడలో జ్యోతి దర్శనాన్ని తిలకిస్తున్న భక్తులు

బాన్సువాడ : పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో మంగళవారం జ్యోతి దర్శనాన్ని భక్తులు తిలకించారు. మకర సంక్రాంతి పురస్కరించుకుని శబరికొండల్లో మకర జ్యోతిని ఆలయంలో భక్తులు ఎల్‌ఈడీ స్క్రీన్‌పై తిలకించారు. అంతకు ముందు పంబళ రాజవంశీయులు తిరువాభరణాలను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వామి అభరణాలకు స్వాగతం పలికారు. ఆలయంలో 108 జ్యోతులను వెలగించారు.

కామారెడ్డి అయ్యప్ప ఆలయంలో ..

కామారెడ్డి అర్బన్: స్థానిక అయ్యప్ప దేవాలయంలో మంగళవారం సాయంత్రం దీపాలంకరణ, ఉంజల్ సేవా, స్వామి ఊరేగింపు, శబరిమల జ్యోతి దర్శనం, ఆభరణాల దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం పేదలకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నక్కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాస్, ప్రతినిధులు పాల్గొన్నారు.

పశువుల దేవుడు ఏబిజ్‌కు పూజలు



బిచ్కుంద(జుక్కల్): మకర సంక్రాంతి పండుగ సందర్భంగా పాడి రైతులు, కాపరులు పశువుల దేవుడు ఏబిజ్‌కు బుధవారం ప్రత్యేక పూజలు చేసి ఘనంగా పండుగ జరుపుకున్నారు. పశువుల కాపరులు సంక్రాంతి పండుగకు రెండు రోజుల ముందు గ్రామ శివారు గుట్టలలో ఏబిజ్‌ను మట్టితో విగ్రహం తయారు చేసి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఏబిజ్‌ను ప్రతిష్ఠించిన స్థలంలో పందిరి వేసి పూజలు చేస్తారు. అందరు కలిసి వనభోజనాలు చేస్తారు. అనంతరం పశువుల ఊరేగింపు తీస్తారు. అడవి, గుట్టలలో పశువులు మేత కోసం వెళ్లినప్పుడు క్రూరమైన జంతువుల దాడి నుంచి పశువులు, కాపర్లను ఏబిజ్ దేవుడు రక్షణగా ఉంటాడని కాపరుల ప్రగాఢమైన నమ్మకం.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899